పత్రికాప్రకటన	కాకినాడ జూన్ 10, 2020.

జిల్లాలో సాగు చేస్తున్న ప్రతి ఎకరా పంట భూమి రి-కన్సిలేషన్ నివేదికలో నమోదు అయ్యే విధంగా చూడాలని జిల్లా జాయింట్ కలక్టర్ (ఆర్) జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం కలక్టర్ కార్యాలయం సమావేశ మందిరం నందు జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ విస్తీరణ రి-కన్సిలేషన్ సమావేశం జెసి (ఆర్) జి.లక్ష్మీశ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ ప్రభుత్వం ప్రణాళిక శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని వ్యవసాయ, నీటి పారుదల, ఆర్టికల్చర్, చెరికల్చర్, మత్స్య, గ్రౌండ్ వాటర్ వంటి వ్యవసాయ సంబంధిత శాఖలతో వ్యవసాయ విస్తీరణ రి-కన్సిలేషన్ చేసి వాటి వివరాలు ప్రభుత్వానికి అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలలో పంట విస్తీరణ గణంకాలు చాలా ప్రాధాన్యత ఉందన్నారు. వివిధ శాఖల మధ్య సమన్వయం లేక పోతే ఈ వివరాలు వాస్తవాన్ని ప్రతిభింబించలేవని జెసి తెలిపారు. సంబంధిత అధికారులందరు క్షేత్రస్థాయి సిబ్బందికి సరియైన సూచనలందించడం ద్వారా చక్కని గణంకాలు రాబట్టవచ్చన్నారు. జిల్లాలో సాగు చేస్తున్న ప్రతి ఎకరా పంట భూమి రి-కన్సిలేషన్ నివేదికలో నమోదు అయ్యే విధంగా అధికారులు చూడాలని జెసి తెలిపారు. వ్యవసాయంలో వస్తున్న మార్పులు ఈ రి-కన్సిలేషన్ రిపోర్టులో ప్రతిభింబించాలన్నారు. వ్యవసాయ శాఖ ఈ -కర్షక్ యాఫ్ ద్వారా పంట విస్తీరణ నమోదు చేసేటప్పుడు ఏ విధమైన పోరపాట్లు లేకుండా జిల్లాలో అన్ని పంటల కింద సాగు అవుతున్న విస్తీరణ వివరాలు నమోదు చేయాలన్నారు.

జిల్లాలో రబీసీజన్ కు సంబంధించి మొత్తం 2.28లక్షల హెక్టారుల పంటభూమి వుండగా అందులో 1.66 హెక్టారు వరిపంట విస్తీరణం వుందన్నారు. దీని ప్రకారం చెరకు మరియు అపరాలు విత్తడం బాగా తగ్గుతుందని, రైతులు వరిపంట వేయడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇతర లాభాదాయక పంటల వైపు, పంటమార్పిడి జరిగే విధంగా రైతులను చైతన్యం చేయాలని జెసి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రత్నబాబు, డిడి పి.బాలాజీ, వ్యవసాయ శాఖ డిడి ఎస్.మాధవ రావు, ఎడి ఆర్టికల్చర్ బివి.రమణ, ధవళేశ్వరం ఇరిగేషన్ ఇఇ కె.వెంకటరావు, మత్స్యశాఖ ఎడి శ్రీనివాస్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)